క్లుప్తంగా

రేపు అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠాపన



మాట్లాడుతున్న కొత్వాల శ్రీనివాసరావు

పాల్వంచ: పట్టణంలోని ప్రముఖ అయ్యప్ప స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్స వాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. శుక్రవారం స్థానిక అయ్యప్ప గుడి దేవస్థానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆదివారం అయ్యప్ప స్వామి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ, అన్నదానం, పడిపూజ, పుష్పాభిషేకం కార్యక్ర మాలను విజయంతం చేయాలని, భక్తుల రాక సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సమావేశంలో కమిటీ సభ్యులు కొత్వాల శ్రీనివాసరావు, కాల్వ భాస్కర్, మేడిద సంతోష్ గౌడ్, మిరియాల కమలాకర్, కనగాల రాంబాబు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

పాల్వంచ: విద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించాలని సామా జిక, న్యాయశాఖ కేంద్ర మంత్రి రాందాస్ అథ వాలేను కేటీపీఎస్ ఉద్యోగి, తెలంగాణ మాల విద్యుత్ ఉద్యోగుల జాతీయ అధ్యక్షులు బూర్గుల విజయభాస్కర్‌రావు కోరారు. శుక్ర వారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి సన్మానిం చారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్‌రావు మాట్లాడుతూ.. బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీకి సహ కరించాలని, తమ సంఘానికి ప్రభుత్వ గుర్తిం పు అందించాలని కోరారు. అదేవిధంగా కేంద్ర క్యాబినెట్ మంత్రి మీనాక్షికి కూడా లేఖ అందిం చడం జరిగిందని ఫోన్‌లో తెలిపారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

పాల్వంచ: వచ్చే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుం దని మాజీ ఎమ్మెల్సీ, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్య క్షుడు పోట్ల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక వజ్రా హోటల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచే యాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్నాయని, ప్రతి పేదవాడికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. వరంగల్‌లో రాహుల్‌గాంధీ ప్రవేశపెట్టిన రైతు డిక్లరేషన్‌ను ప్రతిగడపకు తీసుకెళ్లాల్సిన అవ సరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చే హామీలను వివరించాలన్నారు. సమావేశంలో టీపీసీసీ సభ్యుడు బాలశౌరి, మండల అధ్య క్షుడు రమేశ్, కాపా శ్రీను, మురళీ, మంగయ్య, హెచ్.మధు, గిరిప్రసాద్, సురేశ్ పాల్గొన్నారు.

రిటైర్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్‌కు సత్కారం



డైరెక్టర్ చంద్రశేఖర్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ఇల్లెందు: సింగరేణి సంస్థలో 39 ఏళ్లు వివిధ హోదాల్లో పని చేసిన డైరెక్టర్ ఎస్.చంద్రశేఖర్ సేవలు అమూల్యమైనవని ఏరియా జీఎం షాలేము రాజు తెలిపారు. శుక్రవారం ఇల్లెందు లోని ఆఫీసర్స్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్‌పా) ఎస్.చం ద్రశేఖర్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేశారు. అనంతరం చంద్రశేఖర్ దంపతులను ఘనంగా సత్కరిం చారు. కార్యక్రమంలో సేవా సమితీ అధ్యక్షు రాలు మధురవాణి, ఎస్‌ఓటూ జీఎం మల్లా రపు మల్లయ్య, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసు, ఏజీఎం ప్రభాకర్‌రావు, గిరిధర్‌రావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అవగాహన

చుంచుపల్లి: కొత్తగూడెం ఆర్టీసీ బస్ డిపో పరిధిలోని డ్రైవర్లు, సిబ్బందికి శుక్రవారం ట్రాఫిక్ రూల్స్‌పై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కొత్త గూడెం ట్రాఫిక్ ఎస్సై రాజేందర్ మాట్లా డుతూ.. ఆర్టీసీ డ్రైవర్లు విధుల్లో ట్రాఫిక్ నిబం ధనలు పాటిస్తూ ప్రమాదాలను నివారిం చాలని సూచించారు. నిబంధనలు పాటిం చడం వలన ఎలాంటి ప్రమాదాలు జరగకుం డా బస్సులో ప్రయాణించే వారితో పాటు రోడ్డుపై నడిచే ప్రజలు సైతం సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ బి.వెంకటేశ్వర రావు, డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కబడ్డీ, వాలీబాల్ పోటీలు

టేకులపల్లి: కిష్టారం గ్రామంలో స్థానిక యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వ హిస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం డీసీసీబీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నేత లక్కినేని సురేందర్‌రావు కబడ్డీ, వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. స్నేహభావంతో ఆటలు ఆడా లన్నారు. క్రీడలను ప్రోత్సహిస్తున్న నిర్వాహకు లను అభినందించారు. సర్పంచ్ జబ్బ విజయ లక్ష్మి, మాజీ ఎంపీటీసీ పాయం లక్ష్మీనర్సు, వెం కన్న, పాయం సత్యం, పాషా పాల్గొన్నారు.

అరవై ఏళ్ల 'బడి' ఒడిలో..

- డైమండ్ జూబ్లీ వేడుకలకు సిద్ధమైన సెయింట్ జోసెఫ్ పాఠశాల
- అలూమినీ ఆధ్వర్యాన నేటి నుంచి వేడుకలు..
- బతుకునిచ్చిన పాఠశాలలో కలుసుకోనున్న పూర్వవిద్యార్థులు



సెయింట్ జోసెఫ్ పాఠశాలలో వేడుకలకు చేసిన ఏర్పాట్లు

సింగరేణి(కొత్తగూడెం): చుంచుపల్లి మండలం ధన్ బాద్ పంచాయతీ పరిధిలో 1963లో ఓ ప్రైవేట్ విద్యాసంస్థ ప్రారంభమైంది. ఆరంభంలో 130మం ది విద్యార్థులు ఉండగా.. అరవై ఏళ్లు పూర్తిచేసు కున్న ఆ పాఠశాల వేలాది మందికి బతుకునిచ్చిం ది... బతుకులను తీర్చిదిద్దింది! ఎలాంటి ప్రచారం లేకుండానే వందలాది మంది విద్యార్థులు ప్రవేశాల కోసం పోటీ పడగా... పదో తరగతిలో ఫలితాలు కూడా వంద శాతం నమోదయ్యేవంటే ఈ పాఠ శాల ఉపాధ్యాయుల అంకితభావాన్ని అర్థం చేసు కోవచ్చు.

అందుకే ఇక్కడ చదువుకున్న వేలాది మంది ఉన్నత స్థానాలకు చేరారు. ఇప్పటివరకు ఈ పాఠశా లలకు 54 బ్యాచ్‌ల ఎస్సెస్సీ బ్యాచ్‌లు పూర్తికాగా.. శని, ఆదివారాల్లో వజ్రోత్సవ వేడుకల నిర్వహణకు అలూమినీ కమిటీ ఆధ్వర్యాన ఏర్పాట్లు పూర్త య్యాయి.

ప్రచారం లేకుండా ప్రవేశాలు..

ప్రస్తుత ప్రైవేట్ విద్యాసంస్థల తీరును పరిశీలిస్తే విద్యాసంవత్సరం ఆరంభానికి మూడు నెలల ముందు నుంచే విద్యార్థుల చేర్చుకోవడానికి రకర కాల ప్రయత్నాలు చేస్తుంటారు. కానీ ఎలాంటి ప్రచారం లేకుండా సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ప్రవేశాలకు ఆనాటి నుంచి నేటి వరకు పోటీ పడడం ఆనవాయితీ. అలా 130మంది మొదలైన పాఠశాలలో ఇప్పుడు 1,300 మంది విద్యార్థినీ, విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇక్కడ చదువు కున్న ఎందరో ఐఏఎస్, ఐపీఎస్‌లుగా ఎంపిక కాగా.. మరికొందరు దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారు. కాగా, 54 ఎస్సెస్సీ బ్యాచ్‌ల విద్యార్థులు అలూమినీ కమిటీ ఏర్పడి శని, ఆదివారాల్లో వజ్రోత్సవ వేడుకల నిర్వహణకు సిద్ధ మయ్యారు.

క్రమశిక్షణతో కూడిన విద్యే విధి



చదువుతో పాటు క్రమశిక్షణ, అంకితభావం, సేవాగుణాన్ని పెంచేలా బోధన సాగేది. ఆనాడు సింగరేణి సంస్థలో తండ్రి చిరుద్యోగం కొడుకు వచ్చేది. అయితే, మా విద్యార్థులు మెరుగైన ఉద్యో గాలు సాధించేలా బోధించాం. దీంతో ఎందరో దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారు.

– చిన్నయ్య, పూర్వ ఉపాధ్యాయుడు

సమగ్రమైన ప్రణాళికలే తీర్చిదిద్దాయి



సమగ్రమైన విద్యాప్రణాళికలు, నైతిక విలువలతో కూడిన విద్య అందించేవాళ్లం. అప్పటి పిల్లలు ఎలా చెబితే అలా క్రమ శిక్షణతో చదివేవారు. ప్రతీ విద్యార్థిని ఇంగ్లిష్‌లో తీర్చిదిద్దే క్రమంలో తల్లిదం డ్రుల నుంచి అడ్డంకులు ఎదురైనా ముందుకు సాగ డంతో పిల్లలు ఉన్నత ఉద్యోగాలు సాధించారు.

– అరోణా, పూర్వ ఉపాధ్యాయురాలు

వేడుకలు ఆనందదాయకం



మా పాఠశాల డైమండ్ జూబ్లీ జరుపుకుంటుండడం ఆనందం గా ఉంది. 2013లో అంబరాన్నంటేలా స్వర్ణోత్సవ సంబరాలు జరుపుకున్నాం. ఇప్పుడు డైమండ్ జూబ్లీ చేసుకుంటుండడం.. మరోసారి స్నేహితులందరికీ కలుసుకుంటున్నాననే ఆలోచన మా ఆనందాన్ని పెంచుతోంది.

– గౌతం చంద్ ఫారేఖ్, ఎస్సెస్సీ మొదటి బ్యాచ్

ఎందరినో తీర్చిదిద్దారు...



నా లాంటి ఎందరో విద్యార్థులను ఇక్కడ ఉపాధ్యాయులు తీర్చిదిద్దారు. ఐదో తరగతి నుంచే చదువుతో పాటు క్రమ శిక్షణ, జీవితంలో ఎదిగేందుకు కావాల్సిన లక్షణాలపై తర్ఫీదు ఇచ్చేవారు. తద్వారా అన్ని అంశాల్లో పోటీ పడాలని, మొదటి స్థానంలో నిలబడాలనే తపన మాలో పెరిగింది.

– వి.శర్వాణ్, ఏరోనాటికల్ స్క్వాడ్రన్, 2007 బ్యాచ్

ఆనంద స్మృతుల కలబోత



ఎస్సెస్సీ పూర్తిచేసుకున్న 54 బ్యాచ్‌ల విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోనుండడం ఆనంద స్మృతులను గుర్తు చేసుకున్నట్లవుతుంది. ఈ ఇక్కడ చదువుకుని ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా వేడుక లను రానుండడం.. అందులో నేను పాలుపంచు కుంటుండడం ఆనందం కలిగిస్తోంది.

– రాజశేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



ధర్నా చేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు, కార్యకర్తలు

జూలూరుపాడు: మండల కేంద్రం జూలూరుపాడు లో పబ్లిక్ టాయిలెట్లు, బస్ షెల్టర్ ఏర్పాటు చేయా లని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శుక్ర వారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే నాగుల్‌మీరా మాట్లాడుతూ.. జూలూరుపా డులో పబ్లిక్ టాయిలెట్లు, బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని రెండేళ్లుగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోక పోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పబ్లిక్ టాయిలెట్లు, బస్ షెల్టర్ లేక మహిళలు, దివ్యాంగు లు, వృద్ధులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. అధికారులు, ప్రజాప్రతిని ధులు మాటలతో కాలం వెళ్లదీస్తున్నారే తప్ప సమ స్యను పరిష్కరించడం లేదన్నారు. గతంలో ఏఐవై ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే రాములు నాయక్ సందర్శించి, హామీ ఇచ్చి మాట నిలబెట్టుకోలేదన్నారు. స్పష్ట మైన హామీ వచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. స్పందించిన తహసీల్దార్ శారద సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పగడాల అఖిల్, ఎస్కే చాంద్‌పాషా, గుగులోత్ వంశీ, పసు పులేటి పవన్, డీజే నాగరాజు, ముత్తయ్య, కార్తీక్, రామకృష్ణ, హరీష్, సాంబ, శ్రీకాంత్, ప్రసాద్, గణే ష్, రాజేష్, రాకేష్, సాయి, శ్రీకాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నలభై ఏళ్లకు ఆక్రమణ అంటారా?

ఇల్లెందురూరల్: ముత్తారపుకట్ట గ్రామపంచాయతీ వీరాపురం గ్రామంలో నలభై ఏళ్ల క్రితం నిర్మించు కున్న ఇళ్లను ఖాళీ చేయాలని లాయర్ నోటీసులు ఇచ్చారు. ఇది అన్యాయమని బాధిత కుటుంబాల పెద్దలు ధరావత్ బాలాజీ, కిషన్, సనప సోమేష్, వజ్జూరి దామోదర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్ర వారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. పూర్వం మా పెద్దలు గ్రామంలోని 508 సర్వే నం బర్‌లో ఇళ్లు నిర్మించారని చెప్పారు. ఇప్పుడు ఎవరో బయటి వ్యక్తి కుంజ నాగయ్య న్యాయవాది ద్వారా ఈ స్థలం మాది అని లీగల్ నోటీసులు పంపిం చినట్లు వివరించారు. నోటీసుకు తాము సమా ధానం ఇచ్చే గడువు కూడా ఇవ్వకుండా శుక్రవారం నాగయ్య అతని కుటుంబ సభ్యులు జేసీబీతో వచ్చి ఇళ్లు కూల్చే ప్రయత్నం చేశారని, అడ్డువచ్చిన వారిపై దాడికి పాల్పడ్డారని వాపోయారు. తమకు న్యాయం చేయాలని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. రెవెన్యూ, పోలీసు అధికారులు జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని వారు వేడుకుంటున్నారు.

రిజర్వేషన్లు అమలు చేయాలి



మాట్లాడుతున్న సురేష్‌నాయక్

కొత్తగూడెంరూరల్: రాజ్యాంగంలోని 5వ ఆర్టికల్ ప్రకారం షెడ్యూల్డ్ ఏరియాలో జీఓ 3 ద్వారా వంద శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. సేన మండల అధ్యక్షుడు బట్టు హుస్సేన్ అధ్యక్షతన లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో శుక్రవారం సేవాలాల్ సేన జిల్లాస్థాయి సమావేశం జరిగింది. మాట్లాడుతూ.. షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరులు నివాసం కాని, నియా మకం కాని, భూముల క్రయవిక్రయాలు జరపకూ దదని ఆర్టికల్ 244లో నిర్దేశించిందని చెప్పారు. అయినా ప్రభుత్వం ఇటీవల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల్లో భాగంగా 5వ షెడ్యూల్‌ను ఉల్లంఘించి మార్గదర్శకాలు జారీచేయడంతో ఆదివాసీ గిరిజనుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. మార్గదర్శకాల్లో ఆన్‌లైన్ దరఖాస్తు ల్లో ఏజెన్సీ అంశాన్ని పొందుపరిచిన తరువాతనే పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని, ఏజెన్సీ ప్రాంతం నుంచి ఏజెన్సీ ప్రాంతానికి, మైదాన ప్రాం తం నుంచి మైదాన ప్రాంతానికి బదిలీలు, పదోన్న తుల నియామకం చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి సీతారాం నాయక్, టేకులపల్లి మండల అధ్యక్షుడు బానోతు నాగరాజునాయక్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో 'అవినీతి'

పాల్వంచ: మండలంలో గత మూడేళ్లలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో అవినీతి వెలుగు చూస్తోంది. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులుగా జరుగుతున్న సామాజిక తనిఖీ (ప్రజా వేదిక) శుక్రవారం కూడా కొనసాగింది. మండలం లోని 36 పంచాయతీల్లో రూ.25.5 కోట్ల పనుల వివరాలపై పూర్తిస్థాయిలో ఆడిట్ చేపట్టారు. కాగా పనుల్లో టెక్నికల్ సిబ్బంది భారీ ఎత్తున చేతి వాటం ప్రదర్శించినట్లు తెలుస్తోంది. ఈ పనుల్లో ప్రతిసారి జరుగుతున్న అవకతవకలపై రికవరీ చేస్తుండటం, తిరిగి అదే రీతిలో పనులు జరుగుతుండటంపై కొం దరు ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. అయితే గతంలో పది పంచాయతీలు ఉండగా ఒక్క రోజులోనే సామాజిక తనిఖీ పూర్తి కాగా, ఈసారి పంచాయతీలు 36కు చేరిన నేపథ్యంలో తనిఖీలు రెండు రోజులు పట్టాయి. తనిఖీల ప్రక్రియ శుక్ర వారం రాత్రి వరకు కొనసాగింది. సోషల్ ఆడిట్ ఏపీ రమణ, జిల్లా టెక్నికల్ సెల్ అధికారి పి.వెంకటే శ్వర్లు, అడిషనల్ డీఆర్‌డీఓ సుబ్రహ్మణ్యం, క్వాలిటీ కంట్రోల్ అధికారి అనిల్‌కుమార్, ఎంపీడీఓ రవీం ద్ర ప్రసాద్, ఎంపీఓ నారాయణ, ఏపీఓ రంగా, ఎం పీఓ రాంబాబు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నేడు, రేపు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సింగరేణి(కొత్తగూడెం): ఈనెల 4 అలూమినీ విద్యార్థుల (పూర్వవిద్యార్థులు) అపూర్వ సమ్మే ళనం, 5న పాఠశాల డైమండ్ జూబ్లీ సందర్భంగా పాఠశాలకు పండుగ రోజులని సెయింట్ జోసె ఫ్ పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పాఠశాలలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఫిబ్రవరి 4న వం దేమాతరంతో కార్యక్రమం ప్రారంభమవుతుం దని, బ్యాచ్‌ల వారీగా విద్యార్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, పూర్వ విద్యార్థుల పరిచయం ఉం టుందన్నారు. పాఠశాల 1963లో ఏర్పాటైన నాటి నుంచి సుమారు 54 బ్యాచ్‌ల విద్యార్థులు చదువు పూర్తి చేసుకున్నట్లు చెప్పారు. సాయం త్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 5న సాయంత్రం ముఖ్యఅతిథిగా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, విశిష్ట అతిథులుగా సింగరేణి డైరెక్టర్(పా) ఎన్. బలరామ్, కొత్త గూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమే ష్, పూర్వవిద్యార్థులు, స్థానికులు హాజరుకాను న్నారని పేర్కొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

టేకులపల్లి: భద్రాచలం ఐటీడీఏ ఎదుట శనివారం నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని టీఎస్‌టీటీఎఫ్ టేకులపల్లి మండల అధ్యక్షుడు బి.ఫూల్‌సింగ్ శుక్రవారం ప్రకటన లో పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో అన్ని యాజమాన్య పాఠశాలల్లో స్థానిక ఆదివాసీ గిరిజన ఉపాధ్యాయ అభ్యర్థులతో మాత్రమే ప్యానల్ గ్రేడ్ హెచ్‌ఎం, స్కూల్ అసిస్టెంట్, ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం పదోన్నతులు చేప ట్టాలని పేర్కొన్నారు. భవిష్యత్‌లో చేప ట్టబోయే ఉపాధ్యాయ, ఉద్యోగ నియామకాల్లో ఆదివాసీ గిరిజన అభ్యర్థులతో మాత్రమే భర్తీ చేయాలని కోరుతూ ట్రైబల్ ఉపాధ్యాయ సం ఘాల జేఏసీ ఆధ్వర్యంలో అన్ని గిరిజన ఉపా ధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయు లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

8న చలో హైదరాబాద్



కరపత్రాలు విడుదల చేస్తున్న కార్మికులు

సింగరేణి(కొత్తగూడెం): ఈనెల 8న చలో హైద రాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద జరగనున్న ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ మధ్యాహ్న భోజన జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్ర వారం కొత్తగూడెంలోని జిల్లా కార్యాలయంలో ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. మాట్లా డుతూ.. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్య లపై సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విధంగా రూ.మూడు వేల వేతనం, గుడ్లు, వం టగ్యాస్, మెనూ చార్జీలపై ప్రశ్నలు లేవనెత్తా లని పిలుపునిచ్చారు. ఈ ఆందోళన కార్యక్ర మానికి పల్లెల నుంచి మొదలుకొని పట్టణాల వరకు వేలాదిగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మంగా, ప్రభావతి, సరళ, క్రాం తి, పుష్ప, సుజాత, రాంబాయి పాల్గొన్నారు.

తిలకం దిద్ది.. హారతి పట్టి..



మాజీ ఎంపీ పొంగులేటి, జెడ్పీ చైర్మన్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు

ఇల్లెందురూరల్: మండల, పట్టణ పరిధిలో పలు కుటుంబాలను పరామర్శించేందుకు శుక్రవారం వచ్చిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్యలకు స్థానిక మహిళలు తిలకం దిద్ది.. హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు. మండలంలోని రేపల్లెవాడ గ్రామంలో మూడు కుటుంబాలను, పట్టణంలోని పలు వార్డుల లో 13 కుటుంబాలను వారు పరామర్శించారు. ఆయా కుటంబాలలో మృతి చెందిన వారి వివ రాలు తెలుసుకొని ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పత్తి స్వప్న, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

టేకులపల్లి: బోడు పంచాయతీ లాక్యాతండా గ్రామానికి చెందిన ముప్పారపు రవికుమార్‌రెడ్డి (39) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు శుక్రవారం తండాలో రవిరెడ్డి మృతదేహాన్ని మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, చైర్మన్ కోరం కన కయ్య, ఎంపీపీ భూక్యా రాధ, సర్పంచ్‌లు, ఎంపీటీ సీలు, వివిధ పార్టీల నాయకులు సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

వన దేవతలను దర్శించుకున్న జీఎం



సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద జీఎం రమేష్ దంపతులు

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పరిధి గౌతంపూర్‌లో కొలువైన వన దేవతలు సమ్మక్క -సారలమ్మలను ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ ఆయన సతీమణి వాణీ రమేష్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. జీఎం మాట్లాడుతూ.. కార్మికుల సౌకర్యార్థం సమ్మక్క-సారలమ్మ జాతరను పుర స్కరించుకొని రుద్రంపూర్ ప్రాంతం గౌతంపూర్ లోని ఎర్రగడ్డ, రామవరంలోని 2 ఇంక్‌లైన్‌లలో జాతరను ఏర్పాటు చేయటం జరిగిందని, కార్మికు లు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతవాసు లు అమ్మవార్లను దర్శించుకొని కృపకు పాత్రులు కాగలరని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, ఏరియా జీఎం (సివిల్) ఏ.సూర్యనారాయణ, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు గోపుకుమా ర్, తామర గట్టయ్య, అజీజ్‌ఖాన్, రాంబాబు, నర సింహారావు, గొగ్గెల శ్రీనివాస్, గొగ్గెల లక్ష్మి, దాడి గల వెంకటేశ్వర్లు, గుమ్మడి వెంకటేష్, సత్య నారాయణ, భిక్షపతి, శ్రీకాంత్, చిరంజీవి, లింగాల జోసఫ్, నిమ్మల రాజు, అశోక్, సురేందర్, బాలాజీ, రాజమౌళి, వెంకటేశ్వర్లు, నాగమని, రేఖ, రాజయ్య, జనార్దన్, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో నిరసన



మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కొత్తగూడెంఅర్బన్: జిల్లా కేంద్రం కొత్తగూడెంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ ఖాళీ బిందెలతో మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్ర వారం బీఎస్పీ ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో నిర సన వ్యక్తం చేసి అధికారులకు వినతిపత్రం అందజే శారు. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి ఝెర్రా కామేష్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో నీటి ఎద్దడి దారుణంగా ఉందని, ప్రజలు దాహా ర్తితో అల్లాడుతున్న అధికార పార్టీ ప్రజా ప్రతినిధు లు, అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు సంత టెండర్లు, ఇతర కాంట్రాక్టు పనులు, కమీషన్ల కోసం తాపత్రయ పడుతున్నారు తప్ప, ప్రజా సమస్య లపై స్పందించడం లేదని మండిపడ్డారు. తనకు తానే అపరభగీరథుడు, కిన్నెరసాని జలప్రదాత అని బిరుదులు పెట్టుకున్న స్థానిక ఎమ్మెల్యే వనమా ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని, త్వరలో రూ.130 కోట్లు మంజూరు అవుతాయని ప్రకటించి నెలలు గడుస్తున్నా నేటికీ రూపాయి కూడా విడు దల కాలేదని ఆరోపించారు. సమస్య ఇప్పుడే ఇంత తీవ్రంగా ఉంటే రాబోయే వేసవి కాలంలో పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లక్ష్మి, శారద, సుశీల, బోనవేళ్ల సతీష్, శీలం అఖిల్, బాణోత్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.


26న ఆరోగ్య సదస్సు

కొత్తగూడెంఅర్బన్: ఈనెల 26న కొత్తగూడెంలో 'ఆరోగ్య సదస్సు' నిర్వహిస్తున్నట్లు ప్రకృతి ప్రేమికు లు డాక్టర్ బి.కృష్ణయ్య, పర్యావరణవేత్త మొక్కల వెంకటయ్య తెలిపారు. శుక్రవారం రామవరంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. సామా న్యులకు సైతం ఆరోగ్య సూత్రాలను తెలియపర చాలనే ఉద్దేశంతో, వ్యాధులు-సాధారణ నివార ణోపాయాలపై అవగాహనను కల్పించనున్నట్లు చెప్పారు. సహజ ఆరోగ్య సూత్రాలు, ఆయుర్వేద పద్ధతులు, అల్లోపతి, హోమియోపతిలతో పాటు, ప్రకృతి వైద్యంలోని ఆక్యుపంచర్, ఆక్యుప్రెషర్, కలర్ థెరపీ, మాగ్నెట్ థెరపీ, చిట్కా వైద్యాలపైన సదస్సులో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అల్లోపతితోపాటు ఇతర వైద్య విధానాలైన 'ఆయు ష్'లోనే వివిధ విభాగాలకు చెందిన సీనియర్ వైద్యులు, ప్రకృతి వైద్యులు అవగాహన కల్పిస్తార న్నారు. సమావేశంలో మహమ్మద్ ముస్తఫా, ప్రకృతి ఆశ్రమం కోఆర్డినేటర్ జి.సుగుణారావు, ఆశ్రమం సభ్యులు పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

సూపర్‌బజార్(కొత్తగూడెం): తెలంగాణలో ఆర్టికల్ 244(1) అనుసరించి యాజమాన్యాల వారీగా ఉపాధ్యాయులకు మైదాన, ఏజెన్సీ ప్రాంతాలుగా విడివిడిగా బదిలీలు చేయాలని, ఏజెన్సీ ప్రాంతం లో వందశాతం పదోన్నతులు షెడ్యూల్డ్ ట్రైబల్స్‌కే ఇప్పించాలని కోరుతూ శుక్రవారం రాత్రి కలెక్టరేట్ లో ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ అనుదీప్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్‌నాయక్, ఉపాధ్యక్షుడు పంతుల్యా నాయక్, జిల్లా అధ్యక్షుడు కేశవ్‌నాయక్, ఎస్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు మంగీలాల్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చందర్‌నాయక్, టీఎస్‌టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మోహన్‌నాయక్, సురేష్ నాయక్, ఐక్యతల్లిదండ్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారుతీ రత్నాకర్, ఎల్‌హెచ్‌పీఎస్ చంద్రుగొండ అధ్యక్షుడు రాందాస్ నాయక్ పాల్గొన్నారు.

ప్రజల ఆశలు, ఆకాంక్షలు కానరాని బడ్జెట్



మాట్లాడుతున్న రంగయ్య

ఇల్లెందు: కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రజల ఆశలు, ఆకాంక్షలు లేవని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగయ్య, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. శుక్ర వారం ఇల్లెందులో జరిగిన ప్రజాపంథా డివిజన్ కమిటీ సమావేశంలో విద్య, వైద్యం, వ్యవసాయా నికి తగ్గించారని గుర్తుచేశారు. ఉపాధి రంగాలకు, ఆహార సబ్సిడీలకు తగ్గించారని తెలిపారు. ఈ బడ్జెట్ వల్ల ఆర్థిక అసమానతలు పెరిగిపోయినట్లు చెప్పారు. కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూ రేలా సంక్షేమ పథకాల్లో కోతలు విధిస్తూ మధ్యతర గతి వారికి అంకెల గారడీ చేసిందన్నారు. సమావే శంలో చంద్ర అరుణ, మాచర్ల సత్యం, నాయిని రాజు, జాటోతు కృష్ణ, బుర్ర వెంకన్న, ఈసం శంక ర్, డి.ప్రసాద్, బోసు, సావిత్రి, అజ్మీర బిచ్చా, శాం తయ్య, డీవీ చారి, శ్రీరామ్ కోటయ్య, సతీష్, ధర్మ తదితరులు పాల్గొన్నారు.



అటెన్షన్ ప్లీజ్

బస్టాండ్‌లో బురదమయం..



కొత్తగూడెం బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న పైపు లైన్ లీకేజీ కావడంతో ఆ నీరు బస్టాండ్ లోప లికి వచ్చి చేరుతోంది. దీంతో బస్టాండ్‌కు వచ్చిపోయే ప్రయాణికులు తీవ్రం ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన ద్వారం వద్ద నీరు నిల్వ చేరి బురదమయంగా మారడంతో ప్రయాణి కులు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. ఆర్టీసీ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. – చుంచుపల్లి

ప్రశ్నించాల్సిన అధికారి : బి.వెంకటేశ్వరరావు, ఆర్టీసీ డిపో మేనేజర్, కొత్తగూడెం
సెల్ నంబర్ : 9959225959